వేర్వేరు చోట్ల ఇద్దరు బాలికలు అదృశ్యం

సబీరా ఖాతున్

ఖైరతాబాద్, జూలై 16 : ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఓ బాలిక వెళ్లిపోయింది. ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం.. చింతలబస్తీలో నివాసం ఉండే ఎండీ లబ్రేజ్ ఖాన్, హజిరా ఖాతున్‌కు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు. తండ్రి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తుండగా, తల్లి ఇండ్లలో పనిచేస్తున్నది. ఈ నెల 11న తమ విధులు పూర్తి చేసుకొని ఇంటికి వచ్చే సరికి కుమార్తె సబీరా ఖాతున్ కనిపించలేదు. ఆమెకు సంబంధించి బట్టలు, బ్యాగు కూడా కనిపించలేదు. దీంతో తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

టైలర్ షాపునకు వెళ్లవస్తానని ..

ఉషా కుమారి

స్నేహితురాలితో కలిసి టైలర్ షాపునకు వెళ్లి వస్తానని చెప్పిన ఓ బాలిక కనిపించకుండా పోయింది. ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రేమ్‌నగర్, పోచమ్మదేవాలయం వద్ద నివాసం ఉండే గగాదేవ్ పాశ్వాన్‌కు ఇద్దరు కుమార్తెలు. ఈ నెల 9న చిన్న కుమార్తె ఉషా కుమారి తండ్రి వద్దకు వచ్చి షాపింగ్‌కు తీసుకువెళ్లాలని కోరగా, అందుకు నిరాకరించాడు. దీంతో అదే ఇంట్లో రెండో అంతస్తులో నివాసం ఉంటున్న తన స్నేహితురాలైన గుడియాను తీసుకొని టైలరింగ్ షాప్‌నకు వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లిపోయింది. రాత్రి వరకు కూడా ఇంటికి తిరిగి రాలేదు.కూతురు గురించి విచారిస్తుంటే గుడియా సోదరుడు శివమ్ కూడా కనిపించడం లేదని తెలిసింది. అతడి స్నేహితుడు కరణ్‌కు ఫోన్ చేయగా, శివమ్ ఉషాకుమారిని తీసుకొని బీహార్‌కు వెళ్తున్నాడని, తిరిగి రారని సమాధానం చెప్పి ఫోన్ కట్ చేశాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

- బోరబండలో 'సమస్యలపై శంఖారావం'
- భారీగా ఫిర్యాదుల వెల్లువ
- పరిష్కరించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే మాగంటి

ఫిర్యాదు పత్రాలను అధికారికి అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, జూలై 16: ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం బోరబండలో నిర్వహించిన 'సమస్యలపై శంఖారావం' కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. సైట్-3 ప్రొఫెసర్ జయశంకర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డివిజన్ నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. రెవెన్యూ, బల్దియా, జలమండలి, పౌరసరఫరాలు, ఎలక్ట్రికల్ తదితర శాఖలకు అనుబంధంగా ఉన్న అంశాలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. అధికారులు కిరణ్, రామచంద్ర రాజు, గిరిధర్, సరస్వతి, వేణు తదితరులు హాజరై అక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద ఆసీనులయ్యారు. ఈ కార్యక్రమంలో అందిన అన్ని ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు మాగంటి సూచించారు.

హాజరైన మహిళలు

బంగారు బండగా బోరబండ..

పదేండ్ల క్రితం బోరబండ డివిజన్‌లోని చాలా బస్తీలు కనీస వసతులకు నోచుకోని పరిస్థితి ఉండేదని.. వీకర్‌సెక్షన్ పరిస్థితి దారుణంగా ఉండేదని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. సమస్యలపై శంఖారావం కార్యక్రమంలో అక్కడికి విచ్చేసిన డివిజన్ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పదేండ్లలో సకల సదుపాయాలను కల్పించటమే కాకుండా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని మాగంటి పేర్కొన్నారు. దీంతో కాలనీలకు దీటుగా బోరబండ బస్తీల రూపురేఖలు మారిపోయాయన్నారు. బంగారు బండగా మారిన బోరబండకు చెందిన ప్రజలు ఈ మార్పును ఎన్నటికీ మరువలేరన్నారు. సమస్యల రహిత నియోజకవర్గంగా జూబ్లీహిల్స్‌ను తీర్చిదిద్దటానికి కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, నేతలు విజయకుమార్, సర్దార్, ఖదీర్, ఫయాజ్‌ఖాన్, ముక్రమ్, మేరీ, అజేయ, దేవమణి, డేవిడ్, బాబురావు, ఆనంద్, లడ్డు, తిరుపతయ్య, మొయిజ్, రహ్మత్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

వనమహోత్సవంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మణికొండ, జూలై 16: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. మంగళవారం వనమహోత్సవంలో భాగంగా వైస్ చైర్మన్ విజయ్‌బాబుతో కలిసి 3,4 వార్డులలో ఇంటింటికీ తిరుగుతూ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాల్లో, రోడ్లకిరువైపులా, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కలు నాటి అవి ఎదిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. కౌన్సిలర్ దుర్గేశ్‌యాదవ్, కమిషనర్ ప్రవీణ్‌కుమార్, నర్సింహారాజు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి..

బండ్లగూడ: భవిష్యత్ తరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మేయర్ లతాప్రేమ్‌గౌడ్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా మంగళవారం చేపట్టిన ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కాలుష్యం పెరిగి పోతున్న తరుణంలో మొక్కలను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

కాలనీవాసులతో కలిసి వన మహోత్సవంలో పాల్గొన్న మేయర్ లతాప్రేమ్‌గౌడ్

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి

హిమాయత్‌నగర్,జూలై 16: బస్తీలు,కాలనీలలో జఠిలమవుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నారాయణగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణకు హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదర్‌గూడ ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో నుంచి హిమాయత్‌నగర్‌కు వెళ్లే దారిలో ఇరువైపులా అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే అక్రమ పార్కింగ్‌లపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

20న బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

మణికొండ, జూలై 16: బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఏ మాత్రం తగ్గలేదని రానున్న రోజుల్లో పూర్వ వైభవం రానున్నదని మణికొండ మున్సిపల్ కౌన్సిలర్ వసంతరావు చౌహన్, నవీన్‌కుమార్ తెలిపారు. మంగళవారం మణికొండలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండగళ్ల ధనరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20న మణికొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి హాజరుకానున్నారన్నారు. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. పార్టీ సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, సంఘం శ్రీకాంత్, సయ్యద్ రఫీక్, లతాగౌడ్, సురేఖ, దిలీప్, భానుచందర్, శ్రీనివాస్, హుస్సేన్, మహేశ్‌యాదవ్, శివముదిరాజ్, గట్టు చంద్రశేఖర్‌గౌడ్, సంఘం ప్రశాంత్, నితీష్, సంతోష్, శ్రీకర్, ఆదర్శ్, మనోజ్, అనిత, రేవంత్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల జన్మదిన వేడుకలు..

మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్

బీఆర్ఎస్ నాయకుల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

నాయకులు ఏర్పుల శ్రీకాంత్, యువ నాయకుడు తిరుపతి, అరుణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల సమక్షంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించారన్నారు. అనంతరం మణికొండలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల దీక్ష

నినాదాలు చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

శంషాబాద్ రూరల్, జూలై 16: మధ్యాహ్న భోజన కార్మికులకు అన్యాయం చేస్తే చూస్తు ఊరుకునేదిలేదని సీఐటీయూ జిల్లా నాయకుడు నీరటి మల్లేశ్ తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఈవో కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం అక్షయపాత్రకు సంస్థకు మధ్యాహ్న భోజన కార్యకమాన్ని అప్పగించి వారిని ఇబ్బందులకు గురి చేయడానికి యత్నిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు అన్యాయం చేసే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట

ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 16: మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్ బాబుల్‌రెడ్డినగర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు అనిత, మాధవి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలన్నారు. అంగన్‌వాడీల్లో ఆటపాటలతోనే విద్య నేర్పిస్తారన్నారు. బాలల చదువు భవితకు వెలుగు అని, డబ్బులు ఎందుకు దండగ, అంగన్‌వాడీ ఉండగా, ప్రైవేటు స్కూల్స్ వద్దు అంగన్‌వాడీ ముద్దు అనే నినాదాలతో బస్తీలు, కాలనీల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎన్ఎంలు ప్రేమాదేవి, సంగీత, రేణుక, సరిత, మంగ, లక్ష్మి, హేమలత, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

సిటీబ్యూరో,జూలై16 (నమస్తే తెలంగాణ): కుత్బుల్లాపూర్‌లో పార్క్ స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాన్ని మంగళవారం ఈవీడీయం కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో కూల్చివేశారు. కుత్బుల్లాపూర్‌లోని మహదేవ్‌పురం వెల్ఫేర్ సొసైటీకి సంబంధించిన పార్క్ స్థలంలో ఓ వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టాడు. ఈ అక్రమ నిర్మాణంపై మహదేవ్‌పురం వెల్ఫేర్ సొసైటీకి చెందిన సభ్యుల ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన కమిషనర్ దస్తావేజులను పరిశీలించడంతో పాటు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి.. సభ్యుల వాదోపవాదాలు పరిగనణలోకి తీసుకుని కూలంకశంగా అన్ని అంశాలు పరిశీలించిన అనంతరం సంబంధిత భవనాన్ని కూల్చివేశారు.

ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి

జూబ్లీహిల్స్,జూలై16: వాటర్ బోర్డులో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెల 5 వ తేదీలోపు జీతాలివ్వాలని ఆదేశాలున్నప్పటికీ పవర్ సొల్యూషన్ కాంట్రాక్టర్ మాత్రం ప్రతినెల 15 నుంచి 20 వరకు వేతనాలు ఇస్తున్నారని వాటర్ వర్క్స్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడు తూ.. జీతాలు జాప్యం చేసి ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్న ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని ఎండీ అశోక్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయమై గతంలో ఎండీ సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకొస్తే ప్రతినెలా 22 లోపు హాజరుజాబితా పంపించి 5 వ తేదీలోపు జీతాలివ్వాలని ఆదేశించారన్నారు.

హుండీ చోరీకి యత్నం

వెంగళరావునగర్, జూలై 16: దేవాలయంలోని హుండీలో డబ్బును కాజేసుందుకు దొంగలు యత్నించారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం..రహ్మత్ నగర్ లోని భక్త మార్కండేయ శివాలయంలోని హుండీ తిరగడి ఉంది. సోమవారం ఉదయం గుడికి వచ్చిన పూజారి గోపాల్ మహారాజ్ గమనించారు. ఆది వారం రాత్రి దొంగలు హుండీలోని డబ్బును కాజేసేందుకు విఫలయత్నం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మదురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

హిమాయత్‌నగర్,జూలై16: రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్,హెల ర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణకుమారి,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సీతామహాలక్ష్మి మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

హిమాయత్‌నగర్,జూలై16: రైతు రుణమాఫీ అమలు కోసం విడుదల చేసిన మార్గదర్శకాలను సవరించి ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప జేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హేమతంరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ మంగళ వారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని,దీంతో లక్షలాది మంది రైతులకు రుణమాఫీ అంద కుండా పోతుందన్నారు. షరతులను ఎత్తివేసి కటాఫ్ తేదీల మధ్య ఉన్న పంట రుణాలన్ని మాఫీ చేయాలన్నారు.కుటుంబం నిర్దారిం చుకునేందుకు రేషన్‌కార్డు ప్రామాణికం అవసరం లేదని,గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అనుసరించాలన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి

చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, గౌతమి

శంషాబాద్ రూరల్, జూలై 16 : చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని నర్కూడ గ్రామ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ గౌతమి సూచించారు. మంగళవారం శంషాబాద్ మండలంలోని నర్కూడ మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో బడిబాట, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న విజయలక్ష్మి, గౌతమి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పోషకాహారం తీసుకునే విధంగా సూచనలు చేస్తారని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి పలుకలు, బెడ్‌షీట్లు, బ్లాక్‌బోర్డుకు పెయింట్ వేయించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వినోద్, వెంకటయ్య, అంగన్‌వాడీ టీచర్లు శివలీల, మల్లేశ్వరి, నళిని తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడుతాం

శేఖర్‌కు చెక్కును అందజేస్తున్న చంద్రమోహన్

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 16: పారిశ్రామిక వాడల్లో పని చేస్తున్న కార్మికులకు రావాల్సిన సదుపాయాలు అందించకుండా యాజమాన్యాలు ముప్పతిప్పలు పెడుతున్నాయని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ ఆరోపించారు. మసాలా ఉత్పత్తి పరిశ్రమలో పని చేసే కార్మికుడికి సీఐటీయూ పోరాట ఫలితంగా నష్టపరిహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటేదాన్ శ్రీరామ్‌నగర్ కాలనీ పారిశ్రామికవాడలోని శ్రీవారి స్పైసెస్ మసాలా మిరపపొడి, పసుపు, ధనియా అనేక రకాల మసాలాలతో ఉత్పత్తి అవుతున్న పరిశ్రమలో మహరాష్ట్రకు చెందిన శేఖర్ అనే కార్మికుడు పని చేస్తున్నాడన్నారు. ఫిబ్రవరి 2వ తేదీన ప్రమాదవశాత్తు కుడి చేయి రెండ్లు వేళ్లు కట్ అయ్యాయన్నారు. అనంతరం పరిశ్రమ యజమాని ప్రథమ చికిత్స చేయించి ఇంటికి పంపించడం జరిగిందని మరుసటి రోజు నుంచి పరిశ్రమ యజమాని పట్టించుకోవడం లేదన్నారు. ఈ మేరకు కార్మికుడు కాటేదాన్ సీఐటీయూ క్లస్టర్ కమిటీని ఆశ్రయించాడన్నారు. వెంటనే కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్, రిజిస్టర్ మేంటేన్ చేయకుండా రోజువారి వేతనం రికార్డులో ఉంచకుండా ఉన్న పరిశ్రమ యజమానిపై కార్మికుడి వివరాలతో రంగారెడ్డి జిల్లా లేబర్ ఆఫీస్‌లో పరిశ్రమపై కేసు వేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి కేసు రూపంలో జిల్లా డిప్టిక్ లేబర్ కమిషనర్ ప్రమోద్‌రెడ్డి సమక్షంలో పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ మేరకు కార్మికుడికి పరిశ్రమ యజమాని ద్వారా 1.25 లక్షల చెక్కును మంగళవారం అందించామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, క్లస్టర్ కోశాధికారి భాస్కర్, కార్మికుడు శేఖర్, లక్ష్మణ్ తదితరులున్నారు.

తైక్వాండో పోటీలకు పదిమంది..

జూబ్లీహిల్స్, జూలై 16: వీఐఎస్ డబ్ల్యూ 1 వ ఓపెన్ నేషనల్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో 10 మంది విజేతలు అంతర్జాతీయ చాంపియన్‌షిప్‌కు ఎంపికైనట్లు సౌత్ ఈస్ట్ సంయుక్త కార్యదర్శి దండు సురేశ్‌బాబు తెలిపారు. యూసుఫ్‌గూడ కోట్లవియభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో మూడురోజులుగా జరిగిన ఈ పోటీలలో సబ్ జూనియర్ క్యాడెట్, జూనియర్, సీనియర్ విభాగాలలో 12 రాష్ట్రాల నుంచి బాలబాలికలు పోటీ పడ్డారు. ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్న తెలంగాణ జట్లు తరపున బహుమతులు అందుకున్నాడు. ఈ సందర్భంగా అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయాలి


ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకు వినతి పత్రం అందజేస్తున్న లక్ష్మీనివాస్

శంషాబాద్ రూరల్, జూలై 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లక్ష్మీనివాస్ కోరారు. మంగళవారం హైదరాబాద్ నగరంలోని దామోదరం సంజీవయ్య భవన్‌లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం నుకలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేయాలన్నారు. అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు రూ. 12 లక్షల రూపాయలు ఇచ్చి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు జరిగి ఏడు నెలలు దాటిన ఇప్పటి వరకు పథకాన్ని అమలు చేయలేదని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించినట్లు చెప్పారు. స్పందించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి పథకాన్ని అమలు చేసే విధంగా మాస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఎన్ఆర్ఐకి శస్త్రచికిత్స

ఖైరతాబాద్, జూలై 16 : అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన ఓ ప్రవాస భారతీయుడికి విభిన్నమైన శస్త్రచికిత్స, చికిత్స అందించి ప్రాణాలను రక్షించారు. భారత సంతతికి చెందిన పానుగంటి భాస్కర్ ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు. కొంత కాలంగా శ్వాస, తీవ్ర హృద్రోగ సమస్యతో బాధపడుతున్నారు. గత నెల కేర్ ఆస్పత్రిలో చేరారు. వివిధ పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఇన్ఫెక్టివ్ ఎండోకార్డిటిస్ అనే అరుదైన గుండె వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించారు. దీని ఇన్‌ఫెక్షన్ కారణంగా రోగికి మూత్రపిండాల వైఫల్యం, బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం కలిగింది. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న భాస్కర్‌కు ఆస్పత్రి క్లినికల్ డైరెక్టర్, కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ సూర్యప్రకాశ్ రావు, కార్డియోథోరాసిక్ సర్జన్ డాక్టర్ నగేశ్ న్యూరాలజీ, నెఫ్రాలజీ తదితర విభాగాల సమన్వయంతో శస్త్రచికిత్స నిర్వహించారు.

ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలి

హిమాయత్‌నగర్,జూలై16:దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ లను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహ విమర్శించారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీల లబ్ధికోసమే పని చేస్తుందన్నారు. మోదీ అనుసరిస్తున్న విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికవర్గం ఐక్యతతో ముందుకు సాగి ప్రభుత్వరంగ సంస్థలను కాపాడు కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ తిరోగమన విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు సంఘటితంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

ప్రత్యేక నిధులతో రహదారుల అభివృద్ధి

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 16: బోనాల పండుగను పురస్కరించుకొని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా గోతులమయమైన రోడ్లను ఆధునీకరిస్తున్నామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్, మధుబన్ కాలనీలోని పోచమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న నూతన సీసీ రోడ్డు పనులను, ప్యాచ్‌వర్క్ పనులను ఆయన పరిశీలించారు.

IN THE COURT OF HON'BLE II-ADDL. DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: MEDCHAL
O.S. No. 102 OF 2023

Between:-
Barrenkabavi Ravinder Reddy
...Plaintiff

AND

Dr. B. Ratan Reddy & others
...Defendants

To
3. B.Ragavender Reddy S/o Late B. Yudham Reddy, Aged about: 37 years, Occ: Business, R/o Plot No.36, Phase-I, FCI Colony, Vanasthalipuram, Hyderabad-070.
4. B. Ashok Reddy S/o Late Chandra Reddy, Aged about: 64 years, Occ: Business, R/o H.No.13-136/A, Raghavendra Nagar Colony, Medchal Village & Municipality, Medchal-Malkajgiri District.
5. J. Vimala W/o J. Srinivas Reddy, D/o Late Chandra Reddy, Aged about: 70 years, Occ: Household, R/o Villa No.40, Palm Meadows, Kompally, Hyderabad.
6. Borra Suguna W/o Late B. Narendra Reddy, D/o Late Chandra Reddy, Aged about: 68 years, Occ: Household, R/o Plot No.38, Sai Maruthi Enclave, Chandanagar, Hyderabad – 500050.
7. Samala Sukanya W/o Late S. Harinath Reddy, D/o Late Chandra Reddy, aged about: 63 years, Occ: Household, R/o 1-1/127/7, Chowdharguda Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
8. K. Venkatram Reddy S/o Late Vasudev Reddy, Aged about: 47 years, Occ: Software Employe, R/o 5-83, Kompally Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District.
9. M/s Geofast Industries (India) Limited, Rep. by its Managing Director Rajbir Garg, GEO House, Plot No 21B, Block No 43, Auto Nagar, Hyderabad – 500070
10. M/s Rock Well Industries Ltd., Rep. by its Managing Director Ashok Kumar Gupta O/o 6-3-883/Z/A, 3rd Floor, Tejaswi Plaza, above Tanishq Showroom Panjagutta, Hyderabad-500082.
...Defendant No. 3 to 10

please take notice that the plaintiff has filed the above suit against you for declaration of title & perpetual injunction in respect of the suit schedule property and the same